క్లుప్తంగా

అల్లం పేస్ట్ తయారీ కేంద్రంపై దాడి

ఖిలా వరంగల్: అల్లం, వెల్లుల్లి పేస్ట్ తయారీ కేంద్రంపై దాడులు చేసినట్లు టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ బాబులాల్ తెలిపారు. వరంగల్ గిర్మాజీపేట జేసీసీ కాలనీకి చెందిన అల్మిని అబువాని కరీమాబాద్‌లోని ఓ ఇంటిని అద్దెకు తీసుకొని అల్లం, వెల్లుల్లి పేస్ట్ తయారీ కేంద్రం నిర్వహిస్తున్నాడు. టాస్క్‌ఫోర్స్, ఫుడ్‌సేఫ్టీ అధికారులు దాడులు చేసి రూ.1,24,500 విలువైన నాణ్యత లేని అల్లం, వెల్లులి పేస్ట్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఆల్మిని అబువానిపై కేసు నమోదు చేసినట్లు ఇన్‌స్పెక్టర్ బాబులాల్ తెలిపారు.

ఐస్‌క్రీమ్ షాపుపై టాస్క్‌ఫోర్స్ దాడులు

ఖిలా వరంగల్: ఐస్‌క్రీమ్ షాపుపై మంగళవారం దాడులు చేసినట్లు టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ బాబూలాల్ తెలిపారు. దేశాయిపేట రోడ్డు గాయత్రి కాలనీకి చెందిన ఇరుకుళ్ల సదానందం కరీమాబాద్‌లో దయానంద్ ఐస్‌క్రీమ్ డిస్ట్రిబ్యూటర్ పేరుతో షాపు నిర్వహిస్తున్నాడు. టాస్క్‌ఫోర్స్ ఏసీపీ మధుసూదన్ ఆదేశాల మేరకు ఇన్‌స్పెక్టర్ బాబులాల్, ఫుడ్ ఇన్‌స్పెక్టర్ కృష్ణమూర్తి ఆధ్వర్యంలో దాడి చేశారు. నిల్వ చేసిన రూ.94,500 విలువైన కల్తీ, కాలం చెల్లిన ఐస్‌క్రీంలను స్వాధీనం చేసుకుని ఇరుకుళ్ల సదానందంపై కేసు నమోదు చేసినట్లు ఇన్‌స్పెక్టర్ బాబులాల్ తెలిపారు.

కోటను సందర్శించిన ఫ్రాన్స్ దేశస్తులు



ఖిలా వరంగల్: చారిత్రక ప్రసిద్ధి చెందిన ఖిలా వరంగల్ కోటను మంగళవారం సాయంత్రం ఫ్రాన్స్ దేశస్తులు సందర్శించారు. శిల్పాల ప్రాంగణంలోని శిల్ప కళా సంపదను తిలకించారు. అనంతరం ఏకశిల గుట్ట, ఖుష్‌మహల్‌ను విదేశీయులు వీక్షించారు. టీజీ టీడీసీ ఆధ్వర్యంలో నిర్వహించిన సౌండ్ అండ్ లైటింగ్ షోను ఆసక్తిగా తిలకించారు. కాకతీయుల కాలంనాటి నీటిలో తెలియాడే ఇటుకను పరిశీలించారు. అంతకుముందు కాకతీయుల విశిష్టతను కోట గైడ్ రవియాదవ్ వివరించారు. కేంద్ర పురావస్తుశాఖ కోఆర్డినేటర్ శ్రీకాంత్, టీజీ టీడీసీ కోట ఇన్‌చార్జ్ అజయ్ ఉన్నారు.

భీమారం- సీతంపేట వరకు ఫోర్‌లేన్

- తాత్కాలిక నిర్మాణానికి రూ.2 కోట్లు మంజూరు
- క్షేత్రస్థాయిలో రోడ్డు పరిశీలన



అధికారులతో మాట్లాడుతున్న వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు, మేయర్ సుధారాణి

హసన్‌పర్తి : భీమారం నుంచి సీతంపేట క్రాస్ వరకు ఫోర్‌లేన్ రోడ్డు నిర్మాణానికి రూ.50 కోట్లతో ప్రతిపాదనలు పంపినట్లు వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్.నాగరాజు తెలిపారు. హన్మకొండ-కరీంనగర్ ప్రధాన రహదారిలోని హసన్‌పర్తి తహసీల్ కార్యాలయం నుంచి పెద్ద చెరువు వరకు ప్రమాదకర ఏరియాలను బల్దియా మేయర్ గుండు సుధారాణి, కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డితో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు. ప్రమాదాల నివారణ కోసం తీసుకోవాల్సిన చర్యలపై ఆయా విభాగాల అధికారులతో మాట్లాడారు. ప్రస్తుతం విస్తరణ, తాత్కాలిక డివైడర్లు, ఇరువైపులా వీధి దీపాల కోసం రూ.2 కోట్లు మంజూరైనట్లు చెప్పారు. మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ పది రోజుల్లో రోడ్డుకు ఇరువైపులా వీధి దీపాలు వేస్తామన్నారు. కుడా చైర్మన్ వెంకట్రామ్‌రెడ్డి మాట్లాడుతూ జంక్షన్‌ల అభివృద్ధికి సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు.

ఐదేళ్లలో 45 మృతి చెందారు

ఐదేళ్ల కాలంలో ఈ రోడ్డులో 45 మంది మృతి చెందినట్లు ఎమ్మెల్యే నాగరాజు తెలిపారు. గాయపడిన వారి సంఖ్య వందల్లోనే ఉందన్నారు. పదేళ్ల కాలంలో పాలకులు మాత్రం అభివృద్ధి కోసం ఏమీ పట్టించుకోలేదన్నారు. అయితే కొంతమంది వ్యక్తులు కలిసి ఏర్పాటు చేసిన అభివృద్ధి కమిటీకీ ఎలాంటి అనుమతి లేదన్నారు. కమిటీ చెల్లదన్నారు. వారి వెంట కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పింగిలి వెంకట్రాంనర్సింహారెడ్డి, డివిజన్ అధ్యక్షుడు కనపర్తి కిరణ్, దేవస్థాన కమిటీ చైర్మన్ వెంకటస్వామి, ఎన్ఎస్‌యూఐ జిల్లా మాజీ అధ్యక్షుడు సురేందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు ఉన్నారు.

ఆపదలో ఉన్నవారిని ఆదుకుంటాం

ఆరోగ్యశ్రీలో వర్తించని వ్యాధులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆదుకుంటామని వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్.నాగరాజు అన్నారు. నగరంలోని 1, 2, 3, 14, 43వ డివిజన్ పరిధిల్లో సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్న వారికి మంజూరైన చెక్కులను మంగళవారం హనుమకొండ సుబేదారిలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌లో లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. పీఏసీఎస్ చైర్మన్లు మేర్గు రాజేష్, గోపాల్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు పొన్నాల రఘు, మాజీ సర్పంచ్ అనిల్, పీఏసీఎస్ మాజీ చైర్మన్ పెద్దన్న, ఏఎంసీ మాజీ డైరెక్టర్ సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాల్లో 'షైన్' ప్రభంజనం



అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులతో కళాశాల యాజమాన్యం



అనువర్షిణి | కె.సహస్ర | డి. ఇందు | ఎం. దీక్షిత | ఆకిబ్ అలీ

హన్మకొండ : ఇంటర్ ఫలితాల్లో హనుమకొండలోని షైన్ జూనియర్ కళాశాలల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. తమ కళాశాలలకు చెందిన విద్యార్థులు ఎంపీసీ, బీపీసీలో రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించి కార్పొరేట్ విద్యాసంస్థలకు సమానంగా ఫలితాలను సాధించారని షైన్ విద్యాసంస్థల చైర్మన్ మూగుల కుమార్ యాదవ్, డైరెక్టర్లు మూగల రమ, పి.రాజేంద్రకుమార్, షైన్ రెసిడెన్షియల్ స్కూల్ క్యాంపస్ డైరెక్టర్ జె.శ్రీనివాస్, ఐఐటీ కో-ఆర్డినేటర్ మూగల రమేష్ యాదవ్ తెలిపారు. షైన్ విద్యాసంస్థలు మొదటి నుంచి ఇంటర్మీడియట్ విద్యలో అత్యుత్తమమైనటువంటి శిక్షణను వరంగల్ కేంద్రంగా అందిస్తున్నామన్నారు. ఎంపీసీ ఫస్టియర్‌లో ఎం.దీక్షిత 468 మార్కులు, కె.యశస్విని కుమారి 467, కె.నిశాంత్ 467 మార్కులు, 11 మంది విద్యార్థులకు 466 మార్కులు, 23 మంది విద్యార్థులకు 465 మార్కులు సాధించారని వివరించారు. బీపీసీ ఫస్టియర్‌లో అకిబ్ అలీ- 437, సి.హెచ్.కీర్తన, సి.హెచ్.అజిత్ రెడ్డి 435, ఎండీ.సాదుద్దిన్ 435, ఎంపీసీ సెకండియర్‌లో డి.అనువర్షిణి 992, జి.వికాస్ 991, భార్గవి వీరారెడ్డి 991, ఎం.వరుణ్ సందేశ్ 991, ఎం.రక్షిత 990 మార్కులు సాధించారు. బీపీసీ డి.ఇందు 991, కె.సహస్ర 991, వెంకట శివాణి 989, ఎం.రమ్య 989, టి. హాసిని 987 మార్కులు సాధించారని వివరించారు. వీరితో పాటు ఎంపీసీలో 970 మార్కులకు పైగా 66 మంది విద్యార్థులు, బీపీసీలో 960 కి పైగా 31 మంది విద్యార్థులు, అలాగే ఫస్టియర్ ఎంపీసీలో 460కి పైగా మార్కులు 67 మంది, బీపీసీలో 430కి పైగా 10 మంది విద్యార్థులు మార్కులు సాధించారని వివరించారు. అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను షైన్ కళాశాల చైర్మన్, డైరెక్టర్లు, అధ్యాపకులు అభినందించారు. కళాశాలల ప్రిన్సిపాల్స్ మారబోయిన రాజు గౌడ్, కె.శ్రీనివాసన్, సంధ్య, ప్రశాంత్ పాల్గొన్నారు.

విజయభేరి మోగించిన ఆర్‌డీ కళాశాల



జి.సునందత | కె.అక్షయ | పి.మోక్షిత | కె.అమూల్య | ఎం.ఇందు

నయీంనగర్ : ఇంటర్ ఫలితాల్లో ఆర్.డి. కళాశాల విజయభేరి మోగించింది. ఎంపీసీ సెకండియర్ ఫలితాల్లో 992 మార్కులు, బైపీసీలో 991 మార్కులు సాధించడంతో పాటు, 8 మంది 980 మార్కులకు పైగా సాధించారని కళాశాల యాజమాన్యం తెలిపింది. గత రెండు దశాబ్దాలుగా ఆర్.డి కళాశాల ఇంటర్ ఫలాతాల్లో రాష్ట్రస్థాయి మార్కులు సాధిస్తూ తన స్థానం ఉన్నతంగా నిలుపుకుందని తెలిపారు. ఎంపీసీ ఫస్టియర్‌లో 467, 466, 466, 466 అత్యుత్తమ మార్కులు సాధించారు. బైపీసీ ఫస్టియర్‌లో 429, 425 మార్కులు సాధించారు. అద్భుత విజయాలను సా ధించిన విద్యార్థులను, అంకిత భావంతో పనిచేసిన అధ్యాపకులను, సహకరించిన విద్యార్థుల తల్లితండ్రులను యాజమాన్యం డాక్టర్ కోడూరి రామమూర్తి, బండి మల్లేశం ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఎంపీసీ సెకండియర్‌లో జి.సునందత 992, జి.సాక్షిత 985, బి.స్వాతి 981, సిహెచ్.మిన్ను-980. బీపీసీలో కె.అక్షయ-991, ఈ.యశ్వంత్ 988, బి.రాధిక 984, జి.స్ఫూర్తి 980 మార్కులు సాధించారు. ఎంపీసీ మొదటి సంవత్సరంలో పి.మోక్షిత-467, కె.అమూల్య-466, ఎం.ఇందు-466, ఎం.శ్రీజ-466. బీపీసీ ఫస్టియర్‌లో బి.శ్రావ్య- 429, పి.సాక్షిత-425 మార్కులు సాధించారు.

55 మంది హజ్‌యాత్రికులకు వ్యాక్సినేషన్



ఎంజీఎం: వ్యాక్సినేషన్‌తో హజ్ యాత్రికులకు ఎలాంటి అనారోగ్య సమస్యలు తలెత్తవని వరంగల్ డీఎంహెచ్ఓ సాంబశివరావు తెలిపారు. ఐఎంఏహాల్‌లో హజ్ యాత్రికుల అసోసియేషన్ ప్రెసిడెంట్ సర్వర్ ఘాజీ సహకారంతో హజ్ యాత్రికులకు మంగళవారం వ్యాక్సినేషన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ మాట్లాడుతూ 55 మందికి వ్యాక్సినేషన్ చేశామని, భూపాలపల్లి, ములుగు జిల్లాల నుంచి వచ్చిన నలుగురు హజ్ యాత్రికులకు వ్యాక్సిన్ వేసినట్లు పేర్కొన్నారు. జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ ప్రకాశ్, వైద్యులు ఆచార్య, జునైద్‌ఖాన్, కిరణ్, భరత్‌కుమార్, రోహిలా తన్వీర్, డిప్యూటీ డెమో అనిల్‌కుమార్, విద్యాసాగర్, రవీందర్, నితిన్‌రెడ్డి, సంజీవ్, సిబ్బంది పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాల్లో 'ఏకశిల' విజయకేతనం



విద్యార్థులతో విజయ సంకేతం చూపుతున్న ఏకశిలవిద్యా సంస్థల చైర్మన్ తిరుపతిరెడ్డి

హన్మకొండ చౌరస్తా : తెలంగాణ ప్రభుత్వం మంగళవారం విడుదల చేసిన ఇంటర్మీడియట్ 2024-25 ఫలితాల్లో హనుమకొండలోని ఏకశిల జూనియర్ కళాశాలల విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు. ఇంటర్ ఫస్టియర్ ఎంపీసీలో పి.కావ్య 470 మార్కులకు 468, పి.సాయిగణేష్ 466, డి.సాయిరాజ్ 466, ఎం.గణేష్ 466 మార్కులు సాధించారు. బైపీసీలో టి. లాహిత 440 మార్కులకు 437, పి.అర్చన 437, పి.హాసిక 436, ఇ.అర్చన 436 మార్కులు సాధించారు. సీఈసీలో ఎండీ.సానియా 500 మార్కులకు 488, ఎ.రష్మిక 487 సాధించగా ఎంఈసీలో టి.అశ్విత 495 మార్కులు సాధించారు. సెకండియర్ ఎంపీసీలో జే.ప్రతీశ్వర్ 1000 మార్కులకు 993, ఇ.మనోజ్ఞ 990 మార్కులు, బైపీసీలో డి.లక్ష్మీ వైష్ణవి 990, సీఈసీలో సుమైయ తన్వీర్ 974 మార్కులతో విజయకేతనం ఎగురవేశారు. ఈ సందర్భంగా ఏకశిలా విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ గౌరు తిరుపతిరెడ్డి మాట్లాడుతూ ఇంటర్ ఫలితాలతో పాటు పోటీ పరీక్షలైన జేఈఈ మెయిన్స్ 2025, నీట్, ఎంసెట్ ఫలితాల్లో అత్యుత్తమ ఫలితాలను సాధించామని అన్నారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ ఎం.జితేందర్‌రెడ్డి, ప్రిన్సిపాల్స్ సుధాకర్ రెడ్డి, తిరుపతిరెడ్డి, రాజిరెడ్డి, బోధనా సిబ్బంది పాల్గొన్నారు.

విజన్ కళాశాల విజయదుందుభి



విద్యార్థులను అభినందిస్తున్న విజన్ కళాశాల కరస్పాండెంట్ నవనీతరావు

కాజీపేట అర్బన్ : ఇంటర్ ఫలితాల్లో హనుమకొండలోని విజన్ జూనియర్ కళాశాల విద్యార్థులు మరోసారి విజయదుందుభి మోగించారని కళాశాల కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ ఎల్.నవనీతరావు మంగళవారం తెలిపారు. ఎంపీసీ సెకండియర్‌లో బొమ్మిడేని వైష్ణవి 992, ఎ.సాయిరోహన్‌రాజు 989, బి.శ్రీరాజ్ 989, జి.ఆదిత్య 988, పి.స్నేతిక 979, మోక్షిణి 970, బీపీసీలో మొహసీనా అబ్రార్ 984, నాయిల్లా కౌసర్ 982, ధాత్రిక భరద్వాజ 975, ఫస్టియర్‌లో వైనాల లాస్య 466, కోడాతి హరిణి 465, పసునూరి దీక్షిత 464, కె.జెస్‌రాజ్ 463, లెస్లీ వెరోనికా సాయి 459 మార్కులను సాధించినట్లు తెలిపారు. కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

నకిలీ డాక్టర్‌పై కేసు నమోదు

రామన్నపేట: తెలంగాణ వైద్య మండలి రిజిస్ట్రార్ డాక్టర్ బాలయ్య, చైర్మన్ మహేశ్‌కుమార్ ఫిర్యాదు మేరకు నకిలీ డాక్టర్ బి.జ్ఞానేశ్వర్‌పై కేసు నమోదు చేశారు. తెలంగాణ వైద్యమండలి అధికారుల తనిఖీ సమయంలో రామన్నపేటకు చెందిన ఆర్ఎంపీ జ్ఞానేశ్వర్ అర్హత లేకుండా ప్రజలకు స్టెరా యిడ్లు, యాంటీబయోటిక్స్‌ను అధికంగా ఇస్తున్న ట్లు గుర్తించారు. ఎన్ఎంసీ చట్టం 34,54, టీఎస్ఎంపీఆర్ చట్టం 22కి ఈ చర్యలు వ్యతిరేకంగా ఉండడంతో మట్టెవాడ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా జ్ఞానేశ్వర్‌పై కేసు నమోదు చేసినట్లు మెడికల్ కౌన్సిల్ ప్రజాసంబంధాల కమిటీ చైర్మన్ వి.నరేశ్ తెలిపారు.

సత్తా చాటిన ధృవ కళాశాల విద్యార్థులు



విద్యార్థులను అభినందిస్తున్న ధృవ కాలేజీ యాజమాన్యం

వరంగల్ : వరంగల్ పోచమ్మమైదాన్‌లోని ధృవ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో రాష్ట్ర స్థాయి ర్యాంకులను సాధించి ప్రభంజనం సృష్టించారు. ఎంపీసీ ఫస్టియర్‌లో ఆయేషా 467 , హిబ్బాఖాన్ 466, సాఫియా హన్నన్ 466, కల్వచెర్ల భార్గవీ 465, బైపీసీ ఫస్టియర్‌లో తైసీన్ 435, చిందం ప్రణతీ 430, సీఈసీలో ఆయేషా మిర్జా 491, దొడ్ల రమ్య 487, ఎంపీసీ సెకండియర్‌లో శ్రీపాద అనుష్క 982, తంగపండి ఉదయ 980, బైపీసీలో జువేరియా ఫాతీమా 987, భుక్య సింధు 986, ఉమేజియా హఫ్సా 982 మార్కులు సాధించారు. సీఈసీలో రిదా మహీన్ 981, టస్కీన్ 980 లు ఉత్తమ ఫలితాలు సాధించారు. కళాశాల చైర్మన్ అకుల శ్రీనివాస్, డైరెక్టర్లు డాక్టర్ అకుల సంపత్, సతీష్‌కుమార్ మాట్లాడుతూ ఉత్తమ ఫలితాలు సాధించడంలో కృషి చేసిన అధ్యాపక బృందాన్ని, అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను అభినందించారు.

వేసవి జాగ్రత్తలకు చర్యలు

- వరంగల్ కలెక్టర్ సత్యశారద



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ సత్యశారద

వరంగల్ : వేసవి వడగాలుల నుంచి రక్షణకు జాగ్రత్తలు పాటించాలని కలెక్టర్ సత్యశారద అన్నారు. వేసవి వడగాల్పుల నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వరంగల్ కలెక్టర్ సత్యశారద అదనపు కలెక్టర్ సంధ్యారాణితో కలసి మంగళవారం కలెక్టరేట్‌లో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ ప్రచార మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం చేయాలని అన్నారు. జులై వరకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. జాగ్రత్తలను వివరిస్తూ ప్రచార బోర్డులు ఏర్పాటు చేయాలని తెలిపారు. తాగునీటి సరఫరాకు జాగ్రత్త వహించాలన్నారు. స్వచ్ఛంద సంస్థల సహకారంతో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. సాంస్కృతిక సారథి కళాకారులతో వడగాల్పులపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. సమావేశంలో డీఆర్ఓ విజయలక్ష్మి, జెడ్పీ సీఈఓ రామిరెడ్డి, హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ గణపతి, జిల్లా సహకార అధికారి నీరజ, ఆర్డీఓలు సత్యపాల్ రెడ్డి, ఉమారాణి, జీడబ్ల్యూఎంసీ డిప్యూటీ కమిషనర్ ప్రసన్నరాణి, తదితరులు పాల్గొన్నారు.

గ్రావిటీ కళాశాల విజయఢంకా



విజయ సంకేతం చూపిస్తున్న గ్రావిటీ జూనియర్ కళాశాల విద్యార్థులు

కాజీపేట అర్బన్ : ఇంటర్ ఫలితాల్లో గ్రావిటీ జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ మా ర్కులను సాధించి విజయఢంకా మోగించినట్లు కళాశాల చైర్మన్ మహేష్ మంగళవారం తెలిపారు. హనుమకొండ ప్రశాంత్‌నగర్‌లోని తెలంగాణ చౌరస్తా దగ్గర వద్ద గ్రావిటీ జూనియర్ కళాశాలలో విద్యార్థులను అభినందించి చైర్మన్ మాట్లాడారు. ఫస్టియర్ ఎంపీసీలో కె.అభినాష్ 470 మార్కులకు 467 మార్కులు, కె.అమూల్య, డి.రోహిణి, జి.చైతన్యలు 466 మార్కులు సాధించగా 30 మందికి పైగా విద్యార్థులు 460కిపైగా మార్కులు సాధించినట్లు తెలిపారు. బీపీసీ ఫస్టియర్‌లో 440 మార్కులకు కె.శ్రావ్య 436 మార్కులు, ఆర్.వైష్ణవి, ఈ.భార్గవసాయిలు 430 మార్కులు సాధించినట్లు తెలిపారు. సెకండియర్ ఎంపీసీలో కీర్తన 1000 మార్కులకు 995, సిహెచ్.సౌమ్య 992, బీపీసీలో జి.రాజేష్ నాయక్ 992 మార్కులను సాధించినట్లు తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ నరసింహారావు, డైరెక్టర్లు సందీప్, అమరేందర్‌రెడ్డి, సంతోష్‌రెడ్డి, శ్రీకాంత్, వంశీకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

'వైబ్రంట్ అకాడమీ' విద్యార్థుల ప్రభంజనం



మాట్లాడుతున్న వైబ్రంట్ అకాడమీ చైర్మన్ సిరంగి శ్రీనివాస్, డైరెక్టర్ రాజేందర్‌రెడ్డి

హన్మకొండ : ఇంటర్ ఫలితాల్లో హనుమకొండలోని వైబ్రంట్ అకాడమీ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. మంగళవారం విడుదల చేసిన ఫలితాల్లో తమ అకాడమీకి చెందిన విద్యార్థులు అధిక సంఖ్యలో ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులయ్యారని వైబ్రంట్ అకాడమీ చైర్మన్ సిరంగి శ్రీనివాస్, డైరెక్టర్ సి.హెచ్.రాజేందర్ రెడ్డి తెలిపారు. ఫస్టియర్ ఎంపీసీలో వి.సాయిచంద్ర 467 మార్కులు, ఎస్.నిహాల్ 467, పి.శ్రీ మహర్ష 467, జి.జాహ్నవి 466, ఎం.రాంచరణ్ 466, ఎం.కార్తీక్ రెడ్డి 466, బీపీసీలో బి.వినాయక్ 435 మార్కులు, ఎ.హర్షిత 431, కే.సాయి 431 మార్కులు సాధించారని వివరించారు. ఎంపీసీలో 85 మంది విద్యార్థులు 400లకు పైగా, బీపీసీలో 15 మంది 350కి పైగా మార్కులు సాధించారని వివరించారు. రాజస్థాన్ కోటాకు చెందిన వైబ్రంట్ అకాడమీని వరంగల్‌లో స్థాపించి అనుభవజ్ఞులైన అధ్యాపకులతో నిరంతర పర్యవేక్షణ, యోగా, మోటివేషన్‌తో విద్యార్థులను తీర్చి దిద్దుతున్నామన్నారు. ఈ సందర్భంగా అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను చైర్మన్, డైరెక్టర్లు, అధ్యాపకులు అభినందించారు. కార్యక్రమంలో వైబ్రంట్ అకాడమి ప్రిన్సిపాల్ టి. శేషుకుమార్, అడ్మినిస్ట్రేషన్ హెడ్ జి.రఘుపతి, కోఆర్డినేటర్ రామ్ గుమ్మడి, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఆస్తుల సంరక్షణకే వక్ఫ్ చట్టం

- సీబీఐ రిటైర్డ్ జేడీ లక్ష్మీనారాయణ



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న సీబీఐ రిటైర్డ్ జేడీ వీవీ లక్ష్మీనారాయణ

హన్మకొండ చౌరస్తా: ఆస్తుల సంరక్షణకే కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ చట్టాన్ని తీసుకొచ్చిందని సీబీఐ రిటైర్డ్ జేడీ వీవీ లక్ష్మీనారాయణ అన్నారు. హనుమకొండ కాకాజీకాలనీలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో వక్ఫ్ చట్టంపై మంగళవా రం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ దేశంపై దండయాత్ర చేసిన ఘోరీ మొదటిసారి భారత్‌లో వక్ఫ్ తయారు చేశారని గుర్తుచేశారు. ఆ తర్వాత వక్ఫ్ పేరుతో ఔరంగజేబు చాలా ఆస్తులు సంపాదించి పెట్టారని వివరించారు. ట్రి పుల్ తలాక్ చట్టాన్ని తెచ్చినప్పుడు సైతం దే శంలో వ్యతిరేకత వచ్చిందని, తర్వాత తమ మేలుకోసమే చట్టమని గుర్తించిన వారందరూ స్వాగతించారని తెలిపారు. గోపాల్‌రావు ఠాకూర్ స్మారక సమితి, ప్రజ్ఞా భారతి వరంగల్ శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ సీనియర్ పాత్రికేయుడు సుధాకర్, గోపాల్‌రావు ఠాకూర్ స్మారక సమితి అధ్యక్షుడు శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు చామర్తి ప్రభాకర్, నిర్వాహకులు డాక్టర్ సమ్మిరెడ్డి, రాంచందర్, ఏపీ మాజీ ఎమ్మెల్సీ పీవీ మాధవ్, మాజీ ఎమ్మెల్యేలు మార్తినేని ధర్మారావు, వన్నాల శ్రీరాములు, మాజీ మేయర్ రాజేశ్వర్‌రావు, బీజేపీ నాయకులు ప్రదీప్‌రావు, రావు పద్మ, ప్రేమేందర్‌రెడ్డి, చందుపట్ల కీర్తిరెడ్డి పాల్గొన్నారు.

నేడు ఎస్ఈతో ఫోన్ ఇన్

హన్మకొండ: విద్యుత్ సరఫరా, నూతన విద్యుత్ సర్వీస్‌ల మంజూరుపై ఫోన్ ఇన్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు టీజీ ఎన్పీడీసీఎల్ వరంగల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ కె.గౌతమ్‌రెడ్డి తెలిపారు. బుధవారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు వరకు ఈ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆయన మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వినియోగదారులు 7901628362 నంబర్‌కు ఫోన్‌చేసి సలహాలు, సూచనలు అందించాలన్నారు.

జై భారత్ కళాశాల విద్యార్థుల ప్రతిభ

హన్మకొండ : ఇంటర్ ఫలితాల్లో హనుమకొండలోని జై భారత్ (జేబీ) జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. మంగళవారం వెలువడిన ఫలితాల్లో తమ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ కరుణాకర్ రావికంటి, చైర్మన్ సురేష్ గుమ్మడివెల్లి తెలిపారు. సెకండియర్ సీఈసీలో అలాఫియా సదాఫ్ 959 మార్కులు, పుజా అగర్వాల్ 948, ఎం.డి.ఆజం 923, డి.పవన్‌సింగ్ 921 మార్కులు, ఎంఈసీలో జి.శ్రీషా 957, ఓ.లలిత్ 957, ఎం.అనుదీప్తి 933 మార్కులు సాధించారని వివరించారు. ఫస్టియర్ ఎంఈసీలో అశ్విని ప్రసాద్ 489 మార్కులు, దేవాన్స్ జోషి 484, ఎ.చరణ్ 457, సీఈసీలో జి.ప్రేమ్ 453, సచిన్ కుమార్ పరీక్ 451, సర్దార్ హర్‌ప్రీత్ సింగ్ 450 మార్కులు సాధించారని వివరించారు. అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను చైర్మన్, ప్రిన్సిపాల్, అధ్యాపకులు అభినందించారు.

మే 1నుంచి వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు

వరంగల్: డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ అనుమతితో మే నెల 1 నుంచి 31 తేదీ వరకు జిల్లాలో వేసవి క్రీడా శిక్షణ శిబిరాలను నిర్వహిస్తున్నట్లు జిల్లా యువజన క్రీడల అధికారి సత్యవాణి ఒక ప్రకటనలో తెలిపారు. ఈక్యాంప్‌ల నిర్వహణకు మొత్తం 10 ప్రదేశాల నుంచి దరఖాస్తులు వచ్చాయని, అర్హతలకు అనుగుణంగా శిబిరాలను కేటాయించినట్లు తెలిపారు. ఈశిబిరాలను రెండు కేటగిరిలలో నిర్వహించనున్నట్లు తెలిపారు. శిక్షకులకు రూ.4వేల గౌరవ వేతనంతోపాటు స్పోర్ట్స్ మెటిరియల్‌ను అందిస్తామని, క్యాంపు ముగిసిన అనంతరం సర్టిఫికేట్లను అందజేస్తామని తెలిపారు. ప్రవేశాల కోసం ఆయా శిబిరాల ఇన్‌చార్జ్‌లను సంప్రదించాలని, ఇతర వివరాలకు 77021 55096లో సంప్రదించాలని కోరారు. వరంగల్ ఓసిటీ స్టేడియంలో పే, ప్లే పథకంలో శిక్షణ శిబిరాలను నిర్వహిస్తున్నట్లు డీవైఎస్ఓ తెలిపారు. ఆసక్తి గల వారు సంప్రదించాలని కోరారు. శిక్షణ పొంది వారు సంబంధిత క్రీడల ఇన్‌చార్జ్‌లను సంప్రదించాలని ఆమె తెలిపారు.